# గురుదక్షిణ

ఒలేటి శ్రీనివాసభాను



నెట్ ఓపెన్ చేసి ఇన్‌బాక్స్‌లోకి వెళ్ళాడు రవీంద్ర.

అన్‌రీడ్ మెసేజ్‌లు చాలా ఉన్నాయి.

వాటిలో రొటీన్ సందేశాల్ని స్కిప్ చేస్తూ 'ప్రయారిటీ' మెసేజ్‌లను మాత్రం చూస్తూ వెళ్ళాడు రవీంద్ర.

ఇన్‌బాక్స్‌ని క్లోజ్ చేసేముందు- తను స్కిప్ చేసిన ఓ మెసేజ్ రవీంద్ర దృష్టిని ఆకర్షించింది. ఫ్రమ్ 'విశ్వనాథం'..... సబ్జెక్ 'ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ యూ'...



సబ్జెక్ట్ మీద క్లిక్ చేశాడు రవీంద్ర. రేకులు విప్పిన కలువలా తెరుచుకుంది ఈ-మెయిల్.

అందులో 'హాయ్' తరహా సంబోధనల్లేవు.

విరిగిన పదాలూ... వికృతంగా మారిన స్పెల్లింగ్‌లూ లేవు.

వాటి నిండా భాషనీ, వ్యాకరణాన్నీ గౌరవించడం ఉంది.

మనిషినీ, మనసునూ హత్తుకునే వ్యక్తీకరణ ఉంది.

రవీంద్ర గబగబా చదివాడు.



కళ్ళు ఇంగ్లీష్ వాక్యాల వెంట పరుగులు తీస్తున్నా- మనసు మాత్రం తెలుగులోనే ఆలోచిస్తోంది.

అర్థమౌతున్న కొద్దీ ఆర్ద్రమైపోతోంది.

''చిరంజీవి రవీంద్రకి,

**విశ్వనాథం మాస్టారు ఆశీస్సులతో-**

వెన్నెల కురవగానే కలువలు తెరుచుకుంటా యంటారు.

కానీ ఎన్నో పున్నములు గడిస్తే తప్ప ఇలా ఈ-మెయిల్ ద్వారా మనసును విడమరిచి మనుషుల్తో మాట్లాడే నైపుణ్యం నాకు అబ్బలేదు. నువ్వక్కడ అమెరికాలో సాధిస్తున్న అద్భుతాల గురించి ఇక్కడ తెలుగు పేపర్లో చదివాను. వెంటనే స్పందించాలనే అనుకున్నాను.

కానీ... కమ్యూనికేషన్ గ్యాప్...

ప్రపంచం ఇప్పుడో కుగ్రామం. ఇక దూరాభారాలేవీటి మాస్టారూ అని నువ్వు నవ్వు కుంటున్నావేమో! కానీ ఇది నిజం రవీంద్రా.

దీనిక్కారణం 'జనరేషన్ గ్యాప్' అనుకుంటాను. ఇదిగో ఈ తరాల అంతరాన్ని అధిగమించి, మీ తరాన్ని అందుకునే ప్రయత్నంలో నిన్ను అభినందించడం కొంచెం ఆలస్యమైంది. ఆలస్యంగానైనా ఆశ్చర్యపరచాలన్నది నా ఉద్దేశం.

రవీంద్రా! మనం ఒకర్నొకరు చూసుకుని, మాట్లాడుకుని పాతికేళ్ళు దాటిపోలేదూ? నువ్వు మనూళ్ళో పదో తరగతి వరకు చదివావు. మన జిల్లాకే ఫస్టు వచ్చావు. నీకు గురువునైనందుకు నేనెంతో గర్వించాను. ఆ తర్వాత ప్రతీ బ్యాచ్ వాళ్ళకీ నీ గురించే చెబుతూ వచ్చాను.

మీ నాన్నగారు హఠాత్తుగా మరణించడం.,

ప్లస్ టూ చదువు కోసం నువ్వు ఢిల్లీలోని మీ అన్నయ్య దగ్గరకు వెళ్ళిపోవడం...

అంతవరకే గుర్తు....

ఆ తర్వాత నువ్వు, పెద్ద చదువులు చదివావనీ, అమెరికాలో స్థిరపడి అక్కడ సొంత లేబొరేటరీ స్థాపించి, అధ్యక్షుడి పురస్కార, సత్కారాలు అందుకున్నావనీ కొన్ని నెలల క్రితం వరకు నాకు తెలీదు.

ఓ రోజు తెలుగు పేపర్లో నీ ఫోటో చూశాను.... ఇంటర్వ్యూ చదివాను. అందులోని చివరి వాక్యం చదవగానే నా కళ్ళు చెమర్చాయి.

''అమెరికాలో ఈ తెలుగువాడు సాధించిన విజయం-

మా ఇంగ్లీష్ మాస్టారైన విశ్వనాథం గారికి అంకితం'' అన్నావు. ఆ మర్నాడు టీవీలో కనిపించినప్పుడు కూడా నా గురించి చెప్పావట. నేను చూడలేదు. చూసినవాళ్ళు పనిగట్టుకుని వచ్చి నాకు చెప్పారు.

నాకు పట్టరాని ఆనందంగా ఉంది. కొడుకు తనకన్నా గొప్పవాడు కావాలని తండ్రీ, శిష్యుడు తనను మించి పోవాలని గురువూ ఆశిస్తారు. పైలోకాల్లో ఉన్న మీ నాన్న గారూ, రిటైరైనా బాధ్యతలు తీరక హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు స్కూల్లో పాఠాలు చెప్తున్న నేనూ- నీ విజయానికీ, వినయానికీ తప్పకుండా ఆనందిస్తాం.

విషయంలోకొస్తే ...

'ఆలస్యంగానైనా ఆశ్చర్యపరచాలన్నది నా ఉద్దేశం' అన్నాను కదూ?. దాని గురించి చెప్పి, నువ్వు పొగిడితే ఓ పిసరు గర్వించాలని ఈ వృద్ధాప్యంలో ఉబలాటంగా ఉందయ్యా!

నీ ఇంటర్వ్యూ పేపర్లో చదివాక, నీ అమెరికా అడ్రస్ తెలుసుకోవాలని ఇక్కడ హైదరాబాద్‌లో పేపర్ ఆఫీసుకి వెళ్ళాను. వాళ్ళు తెలీదన్నారు. నీ ఈ-మెయిల్ ఐడీ ఇచ్చారు. దాంతో నిన్ను సంప్రదించవచ్చని తెలిసినా, తక్షణమే టకటకా ఈ-మెయిల్ చేసే సామర్థ్యం మాటటుంచి, దాంట్లో కనీస పరిజ్ఞానం నాకు లేదు. కంప్యూటర్ నిరక్షరాస్యత! కీ బోర్డుకీ, మౌసుకీ తేడా తెలీని పరిస్థితి! ఇంగ్లీష్ గ్రామర్ గురించి ఎన్ని పీరియడ్లయినా చెప్పగలను గానీ, విండోస్ గురించి తెలుసుకోవాలంటే నేను సైతం కంప్యూటర్ పీడియడ్లకి వెళ్ళాల్సిందే!




గత 2 దశాబ్దాలుగా విత్తన వ్యాపారరంగంలో అపారఅనుభవం గడించిన శ్రీ కొసనా రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు మేలైన విత్తనాలు అందించి నాణ్యతకు, నమ్మకానికి రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన "శ్రీ సత్యసీడ్స్" కు ఇప్పుడు బీటీ ప్రత్తివిత్తనాల తయారీకి పర్మిషన్ లభించిందని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం.

- భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన అధునాతన విత్తన పరిశోధనా విభాగము
- నాణ్యతాప్రమాణంలో యాజమాన్యమునకు - ప్రతిష్ఠాత్మక ISO-9001-2008 గుర్తింపు
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల - Bollguard Technology - Monsanto Sub licensee

రైతుసోదరులకు, ఏజెంట్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు



కొసనా రామకోటేశ్వరరావు
ఛైర్మన్

రైతుసోదరుల మన్ననలు పొందుతున్న మా విశిష్ట పరిశోధనా ఉత్పత్తులు :

ప్రత్తి : హనుమాన్, గాయత్రి, బిగ్‌బాస్; మిరప : చంద్రముఖి, కాజల్, హాట్‌ష్యాట్, F1 శ్రీతేజ;
వరి : సాగర్, అక్షయ, సత్యసోనా; ఇతర కూరగాయలు మొ॥ విత్తనాలు.

KAMATHAM

Sri Sathya SEEDS
An ISO 9001:2008 Certified Company

శ్రీ సత్య అగ్రి బయోటెక్ ప్రై. లిమిటెడ్

- డోర్ నెం : 8-2-3/1, శక్తినగర్, యల్.బి.నగర్, హైదరాబాద్-74. ఫోన్ : 040-24123699
- డోర్ నెం : 5-80-10/1, అశోక్‌నగర్, 1/1, గుంటూరు-3. ఫోన్ : 0863-2338596, 6532645

email : sathyaseeds@yahoo.co.in; Website : www.srisathyaseeds.com

ఆ పనే చేశాను!

పగలంతా స్కూల్లో పిల్లలకి ఇంగ్లీషు పాఠాలు చెబుతూ, సాయంత్రాలు కంప్యూటర్ క్లాసులో స్టూడెంట్నై పోయాను.

డెబ్బయ్యోవడిలో కీ బోర్డు మీద వేళ్ళు తడుముకోవడం చూసి కొందరు నవ్వుకున్నారు. మరి కొందరు మెచ్చుకున్నారు. ''ఈ శ్రమంతా దేనికి మాస్టారూ? కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నవాళ్ళని అడిగితే మీ పక్షాన ఈ-మెయిల్ చేసేవారు కదా?'' అని నువ్వనుకోవచ్చు. కానీ రవీంద్రా- అందులో 'ఎలిమెంట్ ఆఫ్ సర్‌ప్రైజ్' ఉండదు. నా చేత్తో వండి, నీకు వడ్డించడంలో ఉన్న ఆనందం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి తెచ్చిన పార్శిల్‌లో ఉంటుందా చెప్పు?

మొత్తానికి కంప్యూటర్ నాకు లొంగింది. నా చేత్తో నీకీ ఈ-మెయిల్ ఇచ్చే స్థాయికి నన్ను చేర్చింది.

'జనరేషన్ గ్యాప్' కేవలం కుంటిసాకు మాత్రమేననీ, ఆసక్తీ, అనురక్తీ ఉంటే శక్తి దానంతటదే వస్తుందనీ, 'కమ్యూనికేషన్ గ్యాప్' కనుమరుగై పోతుందనీ అర్థం చేసుకున్నాను.

గుర్తుందా రవీంద్రా?

నువ్వు స్కూల్లో తొలిసారిగా 'మై మాస్టర్' అని ఇంగ్లీష్ పోయెం రాసినప్పుడు నేను భుజం తట్టాలని ఎంతగానో ఆరాటపడ్డావ్. ఇప్పుడు నాదీ అదే పరిస్థితి.

మరోసారి ఆశీస్సులతో...అభినందనలతో

-విశ్వనాథం మాస్టారు

పి.ఎస్ : నా పోస్టల్ అడ్రస్ ఇస్తున్నాను. 'పేపర్ లెస్ ప్రపంచం' అని మీ తరం అనుకున్నా, పాత కాలం వాణ్ణి కదా- 'ఓల్డ్ హాబిట్స్ డై హార్డ్'

****

రెండు రోజుల తర్వాత..

విశ్వనాథం మాస్టారు హైదరాబాద్ మల్కాజ్‌గిరి ప్రాంతంలోని ఓ అద్దె ఇంటి గుమ్మం దిగుతుండగా...

''సార్... ఈ అడ్రస్ ఎక్కడో చెప్పండి'' అంటూ ఓ బైక్ మీదొచ్చిన ఇద్దరు యువకులు అడిగారు.

వాళ్ళ దగ్గర పెద్ద ప్యాకేజ్... దాంతోపాటు ఓ బొకే...

''ఈ అడ్రస్ మాదే... విశ్వనాధాన్ని నేనే''

అన్నారు విశ్వనాథంగారు.

''సార్ మేం 'ఫాస్ట్.. ఫాస్టర్... ఫాస్టెస్ట్' కొరియర్స్ నుంచి వచ్చాం. మీకీ గిఫ్ట్, బొకే అందజేయమని అమెరికా నుంచి మాకు మెసేజ్ వచ్చింది''

అంటూ విశ్వనాథం మాస్టారి ఇంట్లో ఆ ప్యాకేజీని దించి, బొకేను అందజేశారా యువకులు. వాటితోబాటు ఓ కవర్లో ప్రింట్‌ఔట్. అమెరికా నుంచి శిష్యుడు రవీంద్ర పంపిన ఈ-మెయిల్ కాపీ!

''మాస్టారికి నమస్కారం...

జనరేషన్ గ్యాప్‌ని అధిగమించి..

కమ్యూనికేషన్ గ్యాప్‌ని పూరించిన మీకు అభినందనలు!

మీ పట్టుదలను ప్రశంసిస్తూ, భుజాన్ని తట్టే స్థాయీ, తాహతూ నాకు లేవు. ఆ విషయాన్ని వినయంతో వ్యక్తం చేస్తూ గురుదక్షిణగా మీకీ కంప్యూటర్‌ని పంపిస్తున్నాను. దీన్ని మీకు అందజేసిన కొరియర్ సంస్థ వాళ్ళే ఇంటర్నెట్ కనెక్షన్‌ని కూడా ఏర్పాటు చేస్తారు. నెట్ బిల్‌ని నెలనెలా చెల్లించే ఏర్పాట్లు నేను చూసుకుంటాను.......''

రవీంద్ర ఇంకా చాలా రాశాడు.

విశ్వనాథం మాస్టారు అంతవరకే చదవగలిగారు. ఆ తర్వాత కళ్ళనీ నీటి పొరవల్ల అక్షరాలు అలుక్కుపోయాయి...........

★

రచయిత సెల్ : 94405 67151

